


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


WEDNUSDAY 11TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 311 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 11 పిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 311 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

**నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు

➢ 2వ పేజిలో..

# బీఆర్ఎస్ నేతలు ట్యాపింగ్ ఆపలేదు!

- పాత అలవాటును వారు ఇప్పటికీ కొనసాగిస్తున్నారు
- విదేశాల నుంచి తెచ్చిన పరికరాలు దాచిపెట్టి ట్యాపింగ్
- అవి ఏ ఫాంహౌస్‌లలో ఉన్నా గుర్తిస్తాం.. వారిని శిక్షిస్తాం
- ఓటు వేయమని ఉద్యోగులను అడిగితే తప్పేంటి?
- పురపాలికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కడతారు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు వాడుతున్న పరికరాలు ఏ తోటల్లో, ఫాంహచి?సల్లో ఉన్నా గుర్తించి, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని చెప్పా రు. మంగళవారం ఆయన ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు వద్దిరాజు రవిచంద్ర, తాతా మధుసూదన్, కందాళ ఉపేందర్‌రెడ్డి తదితరులు తనపై చేసిన ఆరోపణల మీద మంత్రి పొంగులేటి ఘాటుగా స్పందించారు. బీఆర్ఎ?సను ఓడించేందుకు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ టెలికాన్ఫరెన్సులు పెట్టారని, తాము దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని పేర్కొనడాన్ని ఖండించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేసి ఇతరుల సమాచారాన్ని తెలుసుకున్న అలవాటును ఇంకా వదిలిపెట్టలేద న్నారు. విదేశాల నుంచి తెచ్చిన పరికరాలు దాచిపెట్టి ఇంకా వినియోగిస్తున్నారని, వాటితో ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాటిని ఎక్కడ అమర్చినా పట్టుకొని తీరతామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యోగులు కూడా ఓటర్లేనని, ప్రభుత్వం వారిని ఓటు అడగడం సహజమని చెప్పారు. తన నియోజకవర్గంలోని ఏదులాపురం మునిసిపాలిటీలో ఉద్యోగుల కుటుంబాలు కూడా నివసిస్తున్నాయని, వారిని ఓటు వేయాలని కోరితే.. దాన్ని కూడా బీఆర్ఎస్ నేతలు ట్యాప్ చేశారని ఆరోపించారు. ఉద్యోగులతో మాట్లాడిన విషయాలు ఎలా బయటకు వచ్చాయనేదానిపై దర్యాప్తు జరిపిస్తామన్నారు. ఉద్యోగులతో మాట్లాడిన మాటలను ఎలా విన్నారనేదానిపై విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను బెదిరించి ఎన్నికల్లో వినియోగించు కున్నారని.. తాము అలా చేయలేదని, ప్రజాస్వామ్యబద్ధంగానే ఓటు అడిగామని చెప్పారు. రాష్ట్రంలో మునిసిపాలిటీ ఎన్నికల్లో 80 శాతం పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారన్నారు. పంచాయతీ ఎన్నికల తరహాలోనే పురపాలికల్లోనూ ఓటర్లు పట్టం కడతారని

➢ మిగతా 2వ పేజిలో..



# నేడు మున్సిపల్ ఎన్నికలు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

హైదరాబాద్,ఫిబ్రవరి10 (అక్షరం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు,

➢ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

- నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...
- సొమ్ములు మావి... గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



హైదరాబాద్,ఫిబ్రవరి10 (అక్షరం న్యూస్) కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర

➢ మిగతా 2వ పేజిలో..

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

- చోద్యం చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
- బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది
- మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్,ఫిబ్రవరి10 (అక్షరం న్యూస్) కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని..సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు. 28 జనవరి నాడు తాత్కాలిక

➢ మిగతా 2వ పేజిలో..

# మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

- ఎన్నికల సంఘం విచారణ జరపాలి



- రేవంత్ రెండేళ్లుగా ఏమీ చేయకుండా తనపై విమర్శలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు

➢ మిగతా 2వ పేజిలో..



# సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం..

- హరీష్, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో
- మరోమారు విమర్శలు గుప్పించిన కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి10 కేవలం సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం ఏమిటని, హరీష్ రావు, సిఎం రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం సంతోషంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశుధ్యం లోపిస్తోందని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కేవలం సిద్దిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని

➢ మిగతా 2వ పేజిలో..

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- మూడు వేల అదనపు బలగాలతో ఎన్నికల బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
- డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి10 తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు

➢ మిగతా 2వ పేజిలో..

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

➢ మొదటి పేజీ తరువాయి

నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాస నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్–చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మానం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

➢ మొదటి పేజీ తరువాయి

డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరఫున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని

సెటైర్లు వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయల తెలంగాణకు ఒవైసీ బ్రదర్స్ మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అన్న ఒవైసీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని కవిత విమర్శించారు.

## నేడు మున్సిపల్ ఎన్నికలు

➢ మొదటి పేజీ తరువాయి

7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉత్కంఠకు తెరపడనున్నది. జిల్లావారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ ప్రక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజిపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

➢ మొదటి పేజీ తరువాయి

ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసింది, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు.ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు.వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్ళు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తాగునీరు, సాగునీరు అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు,

హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

➢ మొదటి పేజీ తరువాయి

ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

➢ మొదటి పేజీ తరువాయి

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018–19 నుంచి 2022–23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024–25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం÷–ర దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్ధేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బ్జడెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బ్జడెట్‌లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే వికసిత్ భారత్ ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్దమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

➢ మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే విచారణలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయనే అనుమానాల నేపథ్యంలో, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై ఆయన స్పష్టతనిచ్చారు.ఈ అగ్నిప్రమాదంలో ఎఫ్ఎస్ఎల్ లోని సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని డీజీపీ వెల్లడించారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదు. 'సర్వర్ రూమ్ పూర్తిగా దగ్ధమైంది. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, ప్రస్తుతం సాంకేతిక నిపుణుల బృందం రంగంలోకి దిగి, కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసే ప్రయత్నాలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారాన్ని డీజీపీ కొట్టిపారేశారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల ఓటుకు నోటు వంటివి గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను తాము 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. అందువల్ల ఇప్పుడు జరిగిన ప్రమాదానికి, ఆనాటి కేసుల ఆధారాలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా ఆయన స్పందించారు. ఈ కేసులో కావాల్సిన అన్ని అంశాలను ఇప్పటికే నిశితంగా పరిశీలించామని, దానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.

## బీఆర్ఎస్ నేతలు ట్యాపింగ్ ఆపలేదు!

➢ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. బుధవారం జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని, ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికల్లో సీపీఐ స్నేహపూర్వక పోటీ మాత్రమే చేసిందని తెలిపారు.

# అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

- మన వ్యవసాయాన్ని ముంచేయడం ఖాయం
- వస్త్ర పరిశ్రకు కూడా కోలుకోలేని నష్టం
- ఎక్స్ వేదికగా మల్లికార్జున ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్– అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శించడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది. ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఞారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జిఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయాబీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్టు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకందారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా.. ఒక ప్రభుత్వం మన వ్యవసాయాన్ని విదేశీ వస్తువులకు తలుపులు పూర్తిగా తెరిచింది. ఈ ఒప్పందంలో అదనపు ఉత్పత్తులు అంటే.. అర్థం ఇదే. ఈ విషయం మనకు తెలుసు. ఫిబ్రవరి 9న కొత్తగా విడుదల చేసిన వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో 'పల్స్' అనే పదాన్ని సైలెంట్‌గా జోడించింది. అయితే ఫిబ్రవరి 6, 2026న జారీ చేసిన భారత్ ? అమెరికా సంయుక్త ప్రకటనలో ఇవి లేవు. మరోవైపు బంగ్లాదేశ్ అమెరికా పత్తి దిగుమతులకి సున్నా శాతమే పన్నులు విధించగా..

భారత్ 18 శాతం పన్నులు విధించడాన్ని ఖర్గే విమర్శించారు. 18 శాతం పన్నులు విధించడాన్న పెద్ద విజయంగా మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోందని ఖర్గే ఆరోపించారు. అమెరికా భారత రైతుల కంటే బంగ్లాదేశ్‌ను ప్రోత్సహించి.. తన సొంత లాభాలను కాపాడుకుంది. తిరుపూర్, సూరత్‌వంటి వస్త్ర కేంద్రాలు 18 శాతం పన్నుల పరిధిలోకి రావడంతో భారతీయ వస్త్ర రంగానికి డబుల్ దెబ్బ తగిలింది. జాతీయ ప్రయోజనాలను, ఎగుమతి ఇంజిన్‌ను త్యాగం చేసే ప్రజా సంబంధాల ద్రోహమా అని ఖర్గే ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని విమర్శించారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది.. బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు..

**ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం.. మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు**

**పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం..**





**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)**

ఖమ్మం : రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం..

"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వే

నేడు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు.

అభివృద్ధికి పెద్ద పీట...

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) ఫిబ్రవరి 09:**

రేగొండ మండలం పొనగండ్ల గ్రామంలో 8 ఏళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచార ఘటనపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత దారుణమని పేర్కొన్న ఎంపీ, చిన్నారిపై అమానుష ఘటనకు పాల్పడిన శ్రీకాంత్, గణేష్‌లకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను కోరారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు.
బాధిత చిన్నారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, సమాజంలో భద్రతా వాతావరణం నెలకొల్పాలని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

## మాట నిలబెట్టుకున్న విశ్రాంత ఉద్యోగి



**జనగామ జిల్లా / రఘునాథపల్లి /(అక్షరం న్యూస్)ఫిబ్రవరి 10 :**

మండలంలోనినిడిగొండ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి పోషయ్య కుట్టు మిషన్ ను బహుకరించారు. గణతంత్ర దినోత్సవంలో పాఠశాల యాజమాన్యం కుట్టు మిషన్ అవసరమని కోరగా ముక్క పోషయ్య ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కుమార్ సమక్షంలో నూతన కుట్టు మిషను పాఠశాలకు బహుకరించారు. దీంతో ఆయనను గ్రామస్తులు అభినందించారు

## ఆర్థిక వారోత్సవాలు..రియాక్టివేషన్ కేవైసీ లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 10 /తల్లాడ (అక్షరం న్యూస్)**

తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో మంగళవారం బ్యాంక్ అప్డేషన్, రియాక్టివేషన్, కేవైసీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ వారు మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కౌన్సిలర్ శ్రీనివాస్ రావు, నాగరాణి, సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ కేవైసీ ఆర్
ఈ కేవైసీ సికేవైసీ ఈ కేవైసీలు అకౌంట్ అప్డేషన్ చేసుకోవాలని మరియు ఖాతాదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ధనవంత్రి జీవన్ జ్యోతి సురక్ష బీమా యోజన సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన రూపే కార్డుల గురించి అవగాహన కల్పించారు, ఇన్సూరెన్స్ చేయడం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా 10 లక్షలు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి ఎస్.కె సిద్ధిక్ మియా,
ఉపసర్పంచ్ యశోద, వార్డుసభ్యులు, అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు, బ్యాంకు కౌన్సిలర్లు ఖాతాదారులు పాల్గొన్నారు .



## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 10 /అక్షరం న్యూస్ –**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్‌సెటి డైరెక్టర్ ఆశిష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు--2026 కార్యక్రమం ద్వారా ప్రజలకు కేవైసీ (ఖ్జ) మోసాలు, మనీ మ్యూల్‌లు, ఫస్ట్ స్టెప్ టు సేఫ్ బ్యాంకింగ్ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేవైసీ ప్రాముఖ్యత, డిజిటల్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.వారోత్సవాల భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో మొత్తం 118 అవగాహన సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, ఖాతాదారులు, మహిళలు, వృద్ధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు కొత్త 'లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 10:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త 'లేబర్ కోడ్' లను వెంటనే రద్దు చేయాలని సిఐటీయు మండల కన్వీనర్ పొదల నాగరాజు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను మండల కేంద్రంలో మంగళవారం సిఐటీయు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటీయు మండల కన్వీనర్ పొదల నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక భారత కార్మికవర్గం చేస్తున్న ఇది 8వ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె' అని, బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, దోపిడి విధానాలను నిరసిస్తూ కష్టజీవులు అందరూ ఐక్యంగా తమ సత్తా చాటాల్సిన అవసరం ఉందని అన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరిట ఇన్సూరెన్స్, ఇంధన, తదితర రం గాలలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం కారుచౌకగా అమ్మేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో కార్మిక లు, కర్షకులు, వ్యవసాయరంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటీయు నాయకులు శాద వెంకటయ్య, రమేష్, అబ్బాస్, అనిల్, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అందరి ఆప్తుడు, మానవతావాది తుంబూరి

**తుంబూరి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్**

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)**

గొప్ప మానవతావాది, అందరి ఆప్తుడు, ఎవరికి ఎలాంటి సహకారం కావాలన్నా వెంటనే స్పందించి మా అందరికీ వెన్నంటి ఉండే మహా వ్యక్తి తుంబూరి దయాకర్ రెడ్డి అని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.ఇల్లందు మున్సిపాలిటీ 11 12 13 వార్డుల ఎన్నికల ప్రచార నిర్వహణ బాధ్యతలు తీసుకున్న మల్లి బాబు యాదవ్, దనియా కుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, గింజల నర్సిరెడ్డి, తోటకూరి శివయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ
పొంగులేటి శ్రీనన్న రాష్ట్ర మంత్రివర్యులు కావడం వలన, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉండడం వలన ప్రతిసారి ప్రతి పనికి అందుబాటులో ఉండడం కష్టం. కానీ



వారు అందుబాటులో లేనప్పటికీ తుంబూరి గారు ఎప్పుడైనా ఏ క్షణమైనా ఉమ్మడి ఖమ్మం జిల్లానుండి ఎవరు ఎలాంటి సమస్య కోసం, పనికి ఫోన్ చేసినా వెంటనే స్పందించి అప్పటికప్పుడు సమస్యను పరిష్కారం చేయడం చాలా గొప్ప విషయమని, అలాంటి మానవతా దృక్పథం కలిగిన వ్యక్తి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, వారు కలకాలం చల్లగా ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మల్లి బాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 11 వార్డు అభ్యర్థులు మొగిలి లక్ష్మి,13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, నల్లమోతు లక్ష్మయ్య దమ్మాలపాటి సత్యం, రాం రెడ్డి జగన్నాథ రెడ్డి నల్లమోతు వెంకటనరసయ్య, గుగులోతు రవి బండి ఉపేందర్, గుండ్ల మన్మధరావు, ఆ లోతు శివ గుగులోతు చింటూ, బానోతు అశోక్ రాజు, పాటిబండ్ల ప్రసాద్, పెద్దినేని హరినాథ్ బాబు, బంటు ఐలయ్య యాదవ్, గుండెపాక కిరణ్ ఇసుకపల్లి శ్రీనివాస్, ఆముదాల శ్రీనివాస్ బంటు రామ్మూర్తి, కోపెల్లి రవి ఎర్రం కుమార్ రేసు అంజయ్య, బండారు నాగేశ్వరరావు రాగ వరపు రాకేష్, అక్బర్, బాల ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

**- తెలంగాణకు నిధుల్లో కోత... ఇది ఫెడరలిజంపై దాడే...**
**-సొమ్ములు మావి... గొప్పలు మీవా.?**
**-ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం అని అంటున్నారు,**
**-అది తెలంగాణ ప్రజల సొమ్ము.**
**- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...**
**-కేంద్రం తిరిగి తెలంగాణకు ఇచ్చింది కేంద్ర పథకాలతో కలిపి కేవలం 51 వేల కోట్లు మాత్రమే.**
**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్. ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)**

దేశానికి అధికంగా ఆదాయం సమకూర్చుతున్న దక్షిణాది రాష్ట్రాలు నేటి కేంద్ర ఆర్థిక విధానాల వల్ల అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు... రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు.

వికసిత్ భారత్” అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు.

దేశ ఆదాయానికి దక్షిణాది వెన్నెముక...
2018--19 నుంచి 2022--23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.

పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు.

“ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారింది” అని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు.

తెలంగాణ గణాంకాలే సాక్ష్యం....
డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. “పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ” అని మంత్రి వివరించారు.

జీఎస్టీతో మొదలైన దెబ్బ... గ్రాంట్ల కోతతో కొనసాగింపు...
జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

ఇది ఆర్థిక సమస్య కాదు... రాజకీయ నిర్ణయం...
“ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోంది” అని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్ధేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు.

ఫెడరల్ వ్యవస్థను కాపాడాల్సిన అవసరం...
ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రి స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు.

”తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు.

ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బడ్జెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బడ్జెట్‌లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే “వికసిత్ భారత్” ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదినోత్సవం: ఢిల్లీలో 100 మందికి అన్నదానం



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)**

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యూఢిల్లీలో మానవతా కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు మీద నివసించే 100 మంది పేద ప్రజలు, వికలాంగులకు అన్నం, పండ్లు దానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని యువ నాయకుడు, కాక అభిమాని అల్లం సతీష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ, ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లి రానున్న కాలంలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నానని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే నాయకులకు ఇలాంటి సేవా కార్యక్రమాలే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. పేదలు, నిరుపేదలు, వికలాంగుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమకు సంతృప్తినిస్తుందని అన్నారు.
ఈ సేవా కార్యక్రమంలో కోట మల్లేష్, కందుల సంపత్, బొడ్డు సుమన్ రాజయ్య, మల్లేష్, రవి, సురేష్ తదితరులు పాల్గొని సహకారం అందించారు. సమాజంలో మానవత్వం నిలబడాలంటే ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పాల్గొన్నవారు పిలుపునిచ్చారు.

## పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్;**

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న 2వ సాధారణ పట్టణ స్థానిక సంస్థల (ఖూదీ) ఎన్నికలు--2026కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఎన్నికల ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. వార్డు వారీగా ఫోటో ఎలక్టోరల్ రోల్స్ తయారీ, నామినేషన్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి కీలక ప్రక్రియలను అధికారులు పూర్తి చేశారు .
జిల్లాలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీల్లో మొత్తం 124 వార్డులు ఉన్నాయి. వీటిలో మొత్తం ఓటర్లు 2,58,064 మందిగా నమోదయ్యారు. ఇందులో పురుషులు 1,28,281, మహిళలు 1,29,749, థర్డ్ జెండర్ ఓటర్లు 34 మంది ఉన్నారు.
మున్సిపాలిటీ వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి :
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్: 60 వార్డులు -- 1,83,049 మంది ఓటర్లు
పెద్దపల్లి మున్సిపాలిటీ: 36 వార్డులు -- 43,789 మంది ఓటర్లు
సుల్తానాబాద్ మున్సిపాలిటీ: 15 వార్డులు -- 16,824 మంది ఓటర్లు
మంథని మున్సిపాలిటీ: 13 వార్డులు -- 14,402 మంది ఓటర్లు
ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో రామగుండం--277, పెద్దపల్లి--73, సుల్తానాబాద్--30, మంథని--26 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.
నామినేషన్ కేంద్రాలుగా రామగుండంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటీ హాళ్లు గుర్తించగా, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలకు ఆయా మున్సిపల్ కార్యాలయాలే నామినేషన్ కేంద్రాలుగా నిర్ణయించారు.
ఎన్నికల పర్యవేక్షణకు సంబంధించి మొత్తం 62 మంది రిటర్నింగ్ అధికారులు (=ాలు), 62 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ూ=ాలు) నియమించబడ్డారు.
అలాగే బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలుగా ఆయా పట్టణాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: జిల్లా ఎన్నికల అధికారి

**మంచిర్యాల జిల్లా, ఫిబ్రవరి 10, 2026:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.
పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు రోజున పోలింగ్ నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలలో ఉన్న విద్యా సంస్థలకు కూడా స్థానిక సెలవులు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు బాధ్యతగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.



# గ్రామపంచాయతీ లో మంత్రివర్గం కొత్త ఆలోచనతో గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచ్

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)**

గ్రామపంచాయతీలో విన్నుత్నంగా మంత్రివర్గ విస్తీర్ణ చేసి గ్రామ అభివృద్ధికి పలు శాఖల నిర్ణయించి వార్డు సభ్యులు కూడా పరిపాలన సౌలభ్యం తెలుసుకునే విధంగా వారికి ఒక బాధ్యతగా శాఖలుగా ఏర్పాటు చేసిన సర్పంచ్ చిట్ల రామ్ ముదిరాజ్ ఈ సందర్భంగా ఓదెల మండలంలోని గూడెం గ్రామం సర్పంచ్ గా ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకవర్గం.మంగళవారం సర్పంచ్ సీట్ల రామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం ఎలాగైతే మంత్రివర్గ విస్తరణ చేసి పలువురికి శాఖ పరంగా బాధ్యతలు అప్పగించారు అదేవిధంగా సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించి పలువురికి శాఖలను అప్పగించారు
వార్డ్ మెంబర్ గా
ఎన్నికైన
బుడిగే కుమారస్వామికి
వ్యవసాయ శాఖ

1వ వార్డు మెంబర్ గా ఎన్నికైన తిప్పారపు అభిలాష్
క్రీడా మరియు పారిశుధ్యం శాఖ బాధ్యతలు

2వ వార్డ్ మెంబర్ గా ఎన్నికైన
పట్టి శ్రీనివాస్ కు
వైద్య ఆరోగ్యశాఖ

3వ వార్డ్ మెంబర్ గా ఎన్నికైన
ఉప్పుల ప్రశాంత్ కు
విద్యుత్ త్రాగునీరు మరియు రెవెన్యూ శాఖ బాధ్యతలు

5వ వార్డు సభ్యులుగా ఎన్నికైన కర్ర సరిత కు
హౌసింగ్ మరియు పంచాయతీ వ్యవహారాల శాఖ

వీరముష్టి వెంకటస్వామికి విద్యాశాఖ
కర్ర అహల్యకు
మహిళ సంక్షేమ శాఖ
బుడిగ కారుణ్య కు ఉపాధి హామీ శాఖ
కేటాయించినట్లు సర్పంచ్ చిట్ల రామ్ ముదిరాజ్ తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ
గ్రామంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు చేరాలంటే ప్రతి వార్డు సభ్యుడు రాజకీయ నాయకుడిగా ఎదగాలంటే రాజకీయ సౌలభ్యం కోసం పని చేయాలి అనే ఉద్దేశంతోనే ఈ మంత్రివర్గ విస్తరణ చేయడం



జరిగిందని
దీని ద్వారా ప్రతి ఒక్క వార్డు సభ్యుడికి ఒక బాధ్యతగా ఉంటుందని గ్రామ పరిపాలన సజావుగా సాగాలంటే ప్రతి ఒక్కరు తమ తమ శాఖలకు పరిధిలో అనుగుణంగా పని చేయాలని అప్పుడే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం జరుగుతదని దాని ద్వారా ప్రజలకు నాయకులు చేరు అవుతారని ప్రతి రంగంలో ప్రతి ఒక్క విషయం తెలుసుకునే అవకాశం లభిస్తుందని గ్రామ పరిపాలన ఎలా సాగించాలని విషయాలపై చాలా లోతుగా ఆలోచన చేసి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు ఇలా చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు తమ కర్తవ్యం నెరవేరుస్తారని తమకు కేటాయించిన శాఖలకు న్యాయం చేస్తారని అన్నారు దీని ద్వారా గూడెం గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా విధులకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించాలని ఏదైనా సమస్య ఎదురైన ధైర్యంగా ఎదుర్కొనే విధంగా పని చేయాలని సూచించారు ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు ఓట్లు వేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మకంతో మనకు ఈ అవకాశం కల్పించాలని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు దీని ద్వారా మండలంలోని కాకుండా ఒక జిల్లాలోనే మంచి పేరు వచ్చే విధంగా మనమందరం కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని జాతీయస్థాయిలో మన గ్రామాన్ని నిలబెట్టే విధంగా మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు
ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తో పాటు పరువు వార్డు సభ్యులు పాల్గొన్నారు

## మల్లన్న సన్నిధిల ఎంపీ గడ్డం వంశీ జన్మదిన వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 10(అక్షరం న్యూస్)**

పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు సీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్
ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశీ ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయుఆరోగ్యాలతో , సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు , ఎంపీ వంశీ కృష్ణ ల నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాని అభివృద్ధి పథంలో మల్లన్న దీవెనలతో ముందు ఉంచాలని కోరుకున్నారు
యువ నాయకుడుగా పెద్దపల్లి పార్లమెంట్లో ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు
స్థానిక నాయకులతో కలిసి వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు...
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , తెలంగాణ ఉద్యమజరులు తదితరులు పాల్గొన్నారు...



# కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి: జిల్లా ఎన్నికల అధికారి

**మంచిర్యాల జిల్లా /నస్పూర్/ఫిబ్రవరి 10 /అక్షరం న్యూస్ -**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె. గంగాధర్, జిల్లా విద్యాధికారి యాదయ్యలతో కలిసి ఆయన ఈ ప్రక్రియలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు కేటాయించినట్లు చెప్పారు. అలాగే బెల్లంపల్లి మున్సిపాలిటీకి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఈ నెల 12వ తేదీన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అలాగే బెల్లంపల్లి, క్యాతనపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట



నిర్వహించే శిక్షణకు హాజరు కావాలని తెలిపారు. ఫిబ్రవరి 13వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్, ఆయా మున్సిపాలిటీలకు సంబంధించి ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకుని విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాస్త్ర రంగంలో రాణిస్తున్న డాక్టర్ హిమ బిందు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్: లక్ష్యం పట్ల చిత్తశుద్ధి, నిరంతరకృషి తోడైతే గ్రామీణ నేపథ్యం అడ్డంకి కాదని సాతనిగూడెం వాసి డాక్టర్ హిమ బిందు నిరూపించారు. ఖమ్మం జిల్లాకు చెందిన

ఈమె వ్యవసాయ పరిశోధన రంగంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ, రాబోయే తరాలకు స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారు.

విద్యా ప్రస్థానం – అప్రతిహత విజయాలు

హిమ బిందు తన విద్యాభ్యాసం అంతా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీ జె టి ఎస్ ఎ యు) లోనే పూర్తి చేశారు. బీఎస్సీ పూర్తి చేసిన అనంతరం జెనెటిక్స్ ఽ ప్లాంట్ బ్రీడింగ్‌లో ఎమ్మెస్సీ , పీహెచ్‌డీ చేశారు.అత్యున్నత గ్రేడ్: పీహెచ్‌డీలో 9.03 ఓ జి పి ఎ సాధించి విశ్వవిద్యాలయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు.ర్యాంకులు: పీజీ ప్రవేశ పరీక్షలో స్టేట్ 2వ ర్యాంక్, జాతీయ స్థాయి ఐకార్ నీట్ పరీక్షలో కేటగిరీలో 8వ ర్యాంక్ సాధించి తన మేధస్సును చాటుకున్నారు.

పరిశోధనలే ఊపిరిగా..కేవలం అకడమిక్ విజయాలకే పరిమితం కాకుండా, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ఆమె కృషి చేస్తున్నారు.వరి సాగుపై పరిశోధన: ముఖ్యంగా ఉప్పు నీటి సాగును (సాల్ట్ కండిషన్స్) తట్టుకునే వరి వంగడాలపై ఆమె చేసిన పరిశోధనలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి.

అనుభవం: ఐకార్–ఐఐఆర్ఆర్ మరియు

ఐకార్–ఐఐఓఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో పరిశోధకురాలిగా సేవలందించారు.

పురస్కారాలు : ఆమె ప్రతిభకు గుర్తింపుగా 'యంగ్ సైంటిస్ట్ అవార్డు', 'యంగ్ రీసెర్చర్ అవార్డు' మరియు 'ఉత్తమ థీసిస్ అవార్డు'లు దక్కాయి.

అచంచలమైన లక్ష్యం హిమ బిందుకి చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రవేశం ఉంది. బాడ్మింటన్, లాంగ్ జంప్, రన్నింగ్ మరియు వాలీబాల్ వంటి క్రీడల్లో యూనివర్సిటీ స్థాయి పతకాలను గెలుచుకుని, 2015–16 సంవత్సరానికి గాను వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. శాస్త్రవేత్తగా ఎదగాలనే బలమైన కోరికతో, గతంలో వచ్చిన ప్రభుత్వ సీడ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సైతం వదులుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం.వీసి చేతులమీదుగా డాక్టరేట్ పట్టా.ఈ ఫిబ్రవరి 9వ




తేదీన రాజేంద్రనగర్‌లోని పి జె టి ఎస్ ఎ యు స్నాతకోత్సవంలో వైస్ చాన్సలర్ ఆల్దాస్ జనయ్య, ప్రొఫెసర్ ప్రభు ఎల్. పింగాలి (డైరెక్టర్, టాటా కార్నెల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రిషన్, కార్నెల్ యూనివర్సిటీ, యు ఎస్ ఎ) చేతుల మీదగా ఆమె తన పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఒక యువతి దేశం గర్వించే స్థాయికి ఎదగడం పట్ల గ్రామ పెద్దలు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తగా రైతులకు మేలు చేయడమే నా లక్ష్యం" అని చెబుతున్న హిమ బిందు, కష్టపడే తత్వం ఉంటే ఆకాశమే హద్దు అని చాటిచెబుతున్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

## వీ కే వర్క్ షాప్ లో కార్మిక సంఘాల జాక్ గేట్ మీటింగ్.

**భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 10 / అక్షరం న్యూస్ - :**

నాలుగు లేబర్ కోడ్ ల చట్టం రద్దు కోరుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలియజేస్తూ దేశవ్యాప్తంగా

ఈ నెల 12న జరిగే సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయాలని కోరుతూ జాతీయ కార్మిక సంఘాలు మంగళవారం వీ కే వర్క్ షాప్ లో సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకువచ్చిన 4లేబర్ కోడ్ లు దేశవ్యాప్తంగా ఉన్న కార్మికవర్గాల హక్కులను కాలరాసే విధంగా ఉందని తక్షణమే 4లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 8గంటల పని విధానాన్ని మారుస్తూ 12గంటలు గా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. చికాగో అమరవీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న 8గంటల పని విధానాన్ని మారుస్తూ కార్మికులను సమ్మె హక్కుకు సైతం దూరం చేస్తూ చట్టంలో అనేక మార్పులు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని వారు మండి పడ్డారు. 12గంటల పనివిధానంలో మహిళా కార్మికురాళ్లు అనారోగ్యంతో బాధపడే కార్మికులు, సీనియర్ కార్మికులు ఎలా పని చేస్తారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బొగ్గుగనులను వేలం వేస్తూ బొగ్గుబావులను ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ రంగ సంస్థ సంస్థలను అమ్మడం తదితర చర్యలతో కార్మికవర్గానికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించడానికి వారి హక్కులను కాలరాసే విధంగా ప్రవేశపెడుతున్న ఈ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేసి 29కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, ఐ ఎన్ టి యు సి వైస్



ప్రెసిడెంట్ ఎం డి రజాక్, , ఇఫ్టు ప్రధాన కార్యదర్శి సీతారామయ్య,సి ఐ టీ యు కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, ఏఐటీయూసీ వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏఐటీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు హుమాయూన్ ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య, ఐ ఎన్ టి యు సి పిట్ కార్యదర్శి సత్తార్ పాషా, పిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, గుమ్మడి మురళి,కరుణాకర్,సత్యనారాయణ, రోషన్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సహ రక్షణ చట్టం సొసైటీ డైరీ ఆవిష్కరణ చేసిన తెలంగాణ సమాచార కమిషనర్ పీవీ.శ్రీనివాస్.

**-పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం 2005: సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు.**

**హైదరాబాద్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ -:**

పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్టీఐ భవన్ హైదరాబాదులో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ డైరీ సహ చట్టం రాష్ట్ర ఆర్గనైజర్ చట్టబోయిన విద్యాసాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ:సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు.ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కలిగి ఉండాలని



అందుకుగాను అనుబంధ సహ చట్టం సొసైటీ సభ్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో కృషి చేయాలని కోరారు. అలాగే సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు రాష్ట్రంలో సహ చట్టంపై చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ సొసైటీ సభ్యులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ రాహుల్, జిల్లా సభ్యులుహనుమకొండ జిల్లానిర్వాహక కార్యదర్శి షరీఫ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జబీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)**



రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జ్ మాకు ఆత్మీయ వ్యక్తి మంచి వ్యక్తి మా యూనియన్ పరంగా ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అన్నగారు దృష్టికి తీసుకెళ్తే పనిచేసే గొప్ప మనసున్న వ్యక్తి తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపు నుంచి ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో పలు అనాధ ఆశ్రమంలో బియ్యం దుప్పట్లో పండ్లు బిర్యానీ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు నరేంద్ర, మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ వైస్ ప్రెసిడెంట్ పాషా మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం, మరో వైస్ ప్రెసిడెంట్ గిరి, సెక్రటరీ జానీ, ట్రెజరర్ సైదులు, రామ్మూర్తి, జాయింట్ సెక్రెటరీ నరసింహారావు, హనుమంతు, ఈసీ మెంబర్స్ దిలీప్, వడ్లకొండ శ్రీను, శ్రీకాంత్, ఫయాజ్, వెంకటేష్, అలిమ్,అంజి, గ్రూప్ మిగతా సభ్యులు నవీన్,అన్వర్ పాషా, రమేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరింద్ర స్వామి హుండీ లెక్కింపు.



**శంకరపట్నం/కరీంనగర్/ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్:-**

శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీ మత్స్యగిరింద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జనవరి 29 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు స్వామి వారిని దర్శించుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా పలుజిల్లాల,ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాలు ముగియడంతో హుండీలను దేవాదాయ శాఖ అధికారి పి.సత్యనారాయణ పర్యవేక్షణతో హుండీలను మంగళవారం కార్య నిర్వహణ అధికారి సుధాకర్,ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి,ఆలయ పూజారులు శేషం మురళీధరచార్యులు,శేషం మాధవచార్యులు, కొబ్బరికాయలు కొట్టి అందరి సమక్షంలో హుండీలను తెరిచారు.శ్రీ మత్స్యగిరింద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆదాయం రూ.12.98లక్షల ఆదాయం వచ్చినట్లు కార్య నిర్వహణ అధికారి సుధాకర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ జాతరలో వేలంతో రూ.6.16 లక్షలు, టికెట్ల రూపంలో రూ.2.34 లక్షలు, హుండీ ఆదాయం రూ.4.48 లక్షలు, మిశ్రమ వెండి 0.90 గ్రాములు,మిశ్రమ బంగారం 0.4 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వాహన అధికారి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,ప్రజాప్రతినిధులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం!

**శంకరపట్నం/ కరీంనగర్/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్ :-**

లేబర్ కోడ్‌లను తిప్పికొడదాం! దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య పిలుపు నిచ్చారు.శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.సమ్మయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడే చట్టాలను రద్దు చేసి,కార్మికుల హక్కులను అణచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల పొట్టకొట్టేవిధంగా వీబీజీరాంజీ పేరుతో తెచ్చిన కొత్తచట్టాన్ని రద్దుచేసి,పాత చట్టాని అమలు చేయాలన్నారు. ఈ మేరకు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు ఈ నెల12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతు విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులకు భారీ ఆర్థిక భారం

**విచ్చలవిడిగా డబ్బు--మద్యం పంపిణీ**
**డబ్బు పంచడంలో అభ్యర్థుల మధ్య పోటీ**
**కొన్నిచోట్ల డబ్బుల కోసం అభ్యర్థుల చుట్టూ ఓటర్ల ప్రదక్షిణ**
**సందేహం ఉన్న ఓట్ల కోసం ఓటర్ల చుట్టూ తిరుగుతున్న అభ్యర్థులు**







దొమ్మటి రాజేష్ పెద్దపల్లి ప్రతినిధి;

పెద్దపల్లి జిల్లాలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలకు ఈ నెల 11 బుధవారం పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రచార ఘట్టం సోమవారం సాయంత్రంతో ముగియగా, మంగళవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు అభ్యర్థులు ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీకి దిగారు.
సోమవారం సాయంత్రం వరకు వార్డుల్లో పైచేయి సాధించేందుకు అభ్యర్థులు పోటాపోటీగా జనసమీకరణ, ర్యాలీలు, ఇంటింటా ప్రచారాలతో హోరెత్తించారు. ప్రచారం ముగిసిన వెంటనే తెర వెనుక రాజకీయాలు తెరపైకి వచ్చాయి.
50 ఓట్లకు ఒకరు... పూర్తి ఓటర్ల మ్యాపింగ్
ప్రతి వార్డు పరిధిలోని ఓటర్ల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకున్న అభ్యర్థులు, 50 మంది ఓటర్లకు ఒకరిని బాధ్యుడిగా నియమించి డబ్బు, మద్యం పంపిణీ చేపట్టినట్టు సమాచారం. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లను సైతం రప్పించుకునేందుకు ప్రయాణ ఖర్చులు ఇవ్వడం, అవసరమైతే వాహనాలు సమకూర్చడంలో కూడా అభ్యర్థులు పోటీ పడ్డారు.

డబ్బుల కోసం అభ్యర్థుల వద్దకు ఓటర్లు

కొన్నిచోట్ల పరిస్థితి తారుమారైంది. తమ ఓటు ఈ వార్డు పరిధిలో ఉందంటూ ఓటర్ లిస్ట్ చేతబట్టి అభ్యర్థుల వద్దకు వెళ్లి డబ్బులు వసూలు చేసుకునే పరిస్థితి కనిపించింది.
ఇంటి వద్దకు వెళ్లి ఓటు అడగాల్సిన అభ్యర్థులే, ఇప్పుడు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వారి ఇళ్ల చుట్టూ తిరుగుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

ఓటుకు నోటు కాదు... నోటుకు ఓటు!

ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాల్సిన ఎన్నికలు పూర్తిగా ప్రలోభాల కేంద్రంగా మారుతున్నాయి. గతంలో అభ్యర్థులు ఓటర్ల ఇంటికి వెళ్లి డబ్బులు పంచేవారు. ఇప్పుడు పరిస్థితి మారి, “మాకు ఎన్ని ఓట్లు ఉన్నాయి... అంత డబ్బు ఇవ్వండి” అని ఓటర్లు డిమాండ్ చేసే స్థాయికి చేరుకుంది.

ఒక్కో ఓటుకు వేలల్లో రేటు!

కొన్ని వార్డుల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు
కనిష్ఠంగా ఓటుకు రూ. 1,000
కొన్ని చోట్ల రూ. 5,000
మరికొన్నిచోట్ల ఓటుకు రూ. 10,000 నుండి బహిరంగంగా ప్రచారం జరుగుతోంది.
మొత్తంగా కొన్ని వార్డుల్లో రూ. 20 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు ఖర్చయినట్టు అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రత్యర్థి ఓటుకు ఎంత ఇస్తున్నాడో తెలుసుకొని, దానికి రెట్టింపు చెల్లించేందుకు అభ్యర్థులు వెనకాడటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

అంతుచిక్కని ఓటర్ నాడీ

ఇదిలా ఉండగా, ఓటర్ల నాడి మాత్రం ఎవరికీ అర్థం కావడం లేదు. ఎవరు వెళ్లి ఓటు అడిగినా మీకే వేస్తాం అంటున్నారు. ఎవరు డబ్బు, మద్యం ఇచ్చినా తీసుకుంటున్నారు. కానీ చివరకు ఓటు ఎవరికీ పడుతుందన్నది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.
కొన్ని కుటుంబాల్లో నాలుగు ఓట్లు ఉంటే, ఇద్దరు అభ్యర్థులకు రెండు ఓట్లు చొప్పున వేయాలన్న ఆలోచనతో ఓటర్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఇద్దరు ముగ్గురు అభ్యర్థుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని, వారు ఇచ్చిన మొత్తానికి అనుగుణంగా కుటుంబ ఓట్లు పంచుకోవాలని కొందరు నిర్ణయించుకున్నట్టు సమాచారం.

ఆన్‌లైన్ పంపిణీ, ప్రత్యేక క్యాడర్

కొంతమంది అభ్యర్థులు ఓటర్లను విభజించి, నగదు రూపంలోనే కాకుండా ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపిణీ చేసినట్టు సమాచారం. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, వారి ఓట్లు తమకే పడేలా ప్రత్యేక క్యాడర్‌ను నియమించినట్టు తెలుస్తోంది.

ప్రజాస్వామ్యానికి మచ్చగా మారుతున్న ఎన్నికలు

డబ్బు, మద్యం ప్రభావంతో సాగుతున్న ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. కోట్ల ఖర్చు చేసిన అభ్యర్థులు గెలిచిన తర్వాత ఆ డబ్బును ఎలా రాబట్టుకుంటారన్నది ఇప్పుడు ప్రజల్లో చర్చకు దారి తీస్తోంది.
ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలోని మున్సిపల్ ఎన్నికలు ఫలితాల కంటే ముందు ఖర్చుల పోటీగా మారాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఒక్క అభ్యర్థిని ఓడించేందుకు ఒక్కటైన ముగ్గురు అభ్యర్థులు

## -మూడు పార్టీల అరుదైన ఏకాభిప్రాయం
## -. పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డులో రాజకీయ నాటకం

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్;

మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకున్న వేళ...
నిన్నటివరకు నువ్వా నేనా అంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న అభ్యర్థులే,
తీరా పోలింగ్‌కు గంటల ముందు ఒక్కటయ్యారు.

లక్ష్యం ఒక్కటే...
ఒకే ఒక్క అభ్యర్థిని ఓడించడం!

ఈ అరుదైన రాజకీయ పరిణామం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో చోటుచేసుకుంది. వేర్వేరు పార్టీల గుర్తులతో పోటీ చేసిన ముగ్గురు అభ్యర్థులు, అకస్మాత్తుగా ఒకే వేదికపైకి రావడం ఇప్పుడు పెద్దపల్లి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల బరిలో నలుగురు... కానీ పోరు ఒక్కరితోనే?

15వ వార్డులో
ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ (ఐఎఫ్‌బీ) తరఫున -- కొలిపాక శ్రీనివాస్
కాంగ్రెస్ పార్టీ నుంచి --నెత్తట్ల కొమురయ్య
బీఆర్‌ఎస్ నుంచి -- నెత్తట్ల సతీష్
బీజేపీ నుంచి -- పెంజర్ల రాకేష్
తోపాటు స్వతంత్ర అభ్యర్థిగా జంగం చంద్రకుమార్ ఎన్నికల బరిలో నిలిచారు.
నామినేషన్ మొదలుకొని మంగళవారం వరకు ప్రతి అభ్యర్థి తమ గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం, వాల్ పోస్టర్లు, వాహన ర్యాలీలతో వార్డును హోరెత్తించారు. కానీ పోలింగ్ సమయం దగ్గర పడే సరికి రాజకీయ చిత్రం ఒక్కసారిగా మారిపోయింది.

స్థానికేతరుడనే కారణమా? లేక లోతైన రాజకీయ వ్యూహమా?



వార్డులో పోటీలో ఉన్న ఐఎఫ్‌బీ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ స్థానికేతరుడు అనే వాదనను ముందుకు తెచ్చి, అతన్ని గెలవనివ్వకూడదనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు ఒక్కటయ్యారని ప్రచారం జరుగుతోంది.
నిన్నటివరకు ప్రత్యర్థులుగా ఉన్న
నెట్టేట్ల కొమురయ్య (కాంగ్రెస్), నెట్టేట్ల సతీష్ (బీఆర్‌ఎస్), పెంజర్ల రాకేష్ (బీజేపీ)
అనూహ్యంగా ఒకే అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

ఒకే సామాజిక వర్గం... ఒకే వ్యూహం?

ఇక్కడ మరో కీలక అంశం ఏమిటంటే...
ఈ ముగ్గురు అభ్యర్థులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం గమనార్హం.
ఈ సామాజిక సమీకరణే ఈ అనూహ్య ఐక్యతకు కారణమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
చైర్మన్ పదవే అసలు టార్గెట్?

ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఉన్న కొలిపాక శ్రీనివాస్ రెండు ప్రధాన పార్టీల కీలక నేతలకు కొరకరానికి కోయగా మారినట్టుగా ప్రచారం జరుగుతోంది.
అతడికి చెక్ పెట్టేందుకే అంతర్గతంగా మంతనాలు జరిపి, ఒకే అభ్యర్థి పోటీలో నిలిచేలా వ్యూహం అమలు చేసినట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

ప్రజాస్వామ్యమా? రాజకీయ కుట్రా?

ఒక్క అభ్యర్థిని ఓడించేందుకు మూడు పార్టీల ఏకాభిప్రాయం
ప్రజాస్వామ్యంలో అరుదైన దృశ్యమా?
లేదా అధికార, పదవుల కోసం కుదిరిన రాజకీయ ఒప్పందమా?
ఈ ప్రశ్నలకు సమాధానం పోలింగ్ ఫలితాలే చెప్పాలి.
కానీ ఒక్క విషయం మాత్రం స్పష్టం...
15వ వార్డు రాజకీయాల్లో ఈ ఎన్నిక ఓ మామూలు పోరు కాదు...
ఇది వ్యూహాల యుద్ధం

# మున్సిపల్ ఎన్నికల భద్రతపై పోలీస్ నిఘా.. స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

**– ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు డీసీపీ భాస్కర్ ఆదేశం**
**– బెల్లంపల్లి, మంచిర్యాల, రామకృష్ణాపూర్ కేంద్రాల్లో అధికారులతో కలిసి పర్యటన**




**మంచిర్యాల జిల్లా / మంచిర్యాల /ఫిబ్రవరి 10 /అక్షరం న్యూస్–**
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏగ్గడి భాస్కర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ నేపథ్యంలో డీసీపీ భాస్కర్ బెల్లంపల్లి, మంచిర్యాల, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఎన్నికల సామాగ్రి భద్రత ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నియామకం, ప్రవేశ నియంత్రణ వ్యవస్థలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల భద్రతా ఏర్పాట్లు ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ నిఘా కొనసాగించాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం ఎన్నికల సామాగ్రి భద్రత, ఓట్ల లెక్కింపు వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, అనుమానాస్పద కదలికలపై క్షేత్రస్థాయిలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని డీసీపీ భాస్కర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్





**నాగర్ కర్నూలు : ఫిబ్రవరి 10**
ఏపీ,రాష్ట్రాలను కలుపుతూ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల వద్ద కృష్ణానదిపై నిర్మించనున్న ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా
రెవిన్యూ,అటవీ,మరియు జాతీయ రహదారి శాఖల అధికారులతో కలిసి వంతెన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు,భూ సంబంధిత
అడ్డంకులు,పరిపాలనా అనుమతుల మంజూరు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్ర భూభాగం నుండి
ఆంధ్రప్రదేశ్ భూ భాగం వరకు నిర్మించనున్న ఈ 1,077 మీటర్ల పొడవైన హైబ్రిడ్ కేబుల్ నిర్మాణం అందుబాటులోకి వస్తే నంద్యాల,తిరుపతి వెళ్లే ప్రయాణికులకు కర్నూలు మీదుగా వెళ్లాల్సిన అవసరం లేకుండా సుమారు 90 కిలోమీటర్ల దూరం తగ్గనుందని దీంతో ఇరు రాష్ట్రాల మధ్య
రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడమే కాకుండా పర్యాటకాభివృద్ధికి తోడ్పడుతుందని కల్వకుర్తి నుంచి ప్రారంభమయ్యే 167వ,జాతీయ రహదారి ప్రాజెక్టులో భాగంగా ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం
జరుగుతోందని ఈ బ్రిడ్జి వల్ల కృష్ణానది పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభించనుందని కలెక్టర్ తెలిపారు.
జిల్లా కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు



# ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి
- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-10 అక్షరం న్యూస్;

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి లిసుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ , మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రామగుండం లోని సరస్వతి శిశు మందిర్,లి లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ,లి అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలలో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామ న్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతను బుక్ కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్,మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్,సంబంధిత తదితరులు పాల్గొన్నారు .

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

- స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్;

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎన్నికల ముందు రోజు, పోలింగ్ రోజు, ఫలితాల అనంతరం కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.పెద్దపల్లి జోన్, మంచిర్యాల జోన్‌ల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీల్లో మొత్తం 124 వార్డులు, 407 పోలింగ్ కేంద్రాలు, 126 పోలింగ్ లొకేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీల్లో మొత్తం 89 వార్డులు, 444 పోలింగ్ కేంద్రాలు, 128 పోలింగ్ లొకేషన్లు ఉన్నాయని వెల్లడించారు.కమిషనరేట్ పరిధిలో మొత్తం 851 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో 338 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జోన్‌లో ఐదు ప్రాంతాల్లో, మంచిర్యాల జోన్‌లో నాలుగు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల పాటు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా ఇప్పటివరకు 135 కేసులు నమోదు చేసి, 282 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. నగదు, మద్యం, గంజాయి, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి మొత్తం రూ.9.58 లక్షల విలువైన సీజ్ చేసినట్లు వివరించారు. గన్ లైసెన్స్ కలిగిన 21 మంది తమ ఆయుధాలను డిపాజిట్ చేయగా, ఒక లైసెన్స్ ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తెలిపారు.ఎన్నికల భద్రత కోసం డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఆర్మ్డ్ సిబ్బంది, క్యూఆర్‌టీ టీమ్స్, రూట్ మొబైల్ పార్టీలతో కలిపి సుమారు 1,500 మంది పోలీస్, భద్రతా సిబ్బందిని మోహరించినట్లు కమిషనర్ తెలిపారు.గుంపులుగా తిరగడం, గొడవలు, బెదిరింపులు, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నేడు రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికలు... సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఫిబ్రవరి 11 న రామగుండం నగర పాలక సంస్థ వార్డు సభ్యులను ఎన్నుకోవడానికి నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. మంగళ వారం శారదా నగర్ లోని ఒక పాటశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ లో మెటీరీయల్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడారు. ఒకటవ డివిజన్ మినహా మిగిలిన 59 డివిజన్లలోని 272 పోలింగ్ కేంద్రాల్లో బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుశీదని అన్నారు. సుమారు 750 మంది ఓటర్లకు ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . ఈ కేంద్రాలలో పని చేయడానికి ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు , ఇతర పోలింగ్ అధికారులు కలిపి దాదాపు 1500 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లో త్రాగు నీరు , మరుగు దొడ్లు తదితర కనీస వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నడవలేని వారి కోసం చక్రాల కుర్చీలు , సహాయ పడడానికి వలంటీర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. హెల్ప్ డెస్క్ , మెడికల్ క్యాంప్ కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కాగా బుధవారం జరగనున్న పోలింగ్ లో 1, 79, 624 మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కు వినియోగించుకోనుండగా ఇందులో 89,743 పురుషులు , 89851 స్త్రీలు , 30 ఇతర ఓటర్లు ఉన్నారు.



# స్విమ్మింగ్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థికి గోల్డ్ మెడల్

- ముగిసిన సీఎం కప్--2025 జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం జిల్లా స్థాయి సీఎం కప్--2025 స్విమ్మింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి.

అంతర్గాం జెడ్పీహెచ్ఎస్ పీడీ శోభారాణి, స్విమ్మింగ్ కోచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోటీలు సజావుగా సాగాయి. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 30 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రామగుండం లోని లింగాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న కట్కూరి విఘ్నదీప్, బ్యాక్ స్ట్రోక్ 100 మీటర్ల విభాగంలో సత్తా చాటుకొని గోల్డ్ మెడల్ సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విఘ్నదీప్ ను, స్కూల్ ప్రిన్సిపాల్ అంతర్గాం జెడ్పీహెచ్ఎస్ పీడీ శోభారాణి, స్విమ్మింగ్ కోచ్ కృష్ణమూర్తి అభినందించారు. అలాగే గ్రూప్--1 ఫ్రీస్టైల్ 100 మీటర్ల విభాగంలో కె. బాలాజీ ప్రథమ స్థానం, ఎం. అర్జున్ ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. బటర్‌ఫ్లై 100 మీటర్లలో ఎం. అర్జున్ ప్రథమ స్థానం సాధించగా, కే. ప్రణీత్ రెండో స్థానంలో నిలిచారు. చిన్నారుల నుంచి యువకుల వరకు క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ ప్రేక్షకులను అలరించారు. ఈ పోటీల్లో కేజీబీవీ అంతర్గాం పీఈటీ మౌనిక, కేజీబీవీ రామగుండం పీఈటీ నిర్మల, కృష్ణవేణి స్కూల్ పీఈటీ అంజలి పాటు ఇతర క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి ఏ. సురేష్ తెలిపారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి సీఎం కప్ పోటీలు దోహదపడుతున్నాయని ఆయన అన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి-10 అక్షరం న్యూస్;

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, ఫిబ్రవరి 8న వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్థాయి కరాటే 2026 పోటీలలో పెద్దపల్లి జిల్లా విద్యార్థి,విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. కరాటే పోటీలలో జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రభుత్వ పారశాల విద్యార్థులను పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్ ను అభినందించారు. కరాటే కట్టాస్ విభాగంలో గోల్డ్ మెడల్ విజేత సహస్ర, సిల్వర్ మెడల్ విజేతలు ం.ఎ.అహ్మద్, హర్షవర్ధన్ సాహితి, శివ వర్ధిని లు తదితరులు పాల్గొన్నారు .

## మృతుని కుటుంబంకు బియ్యం అందచేత



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-10(అక్షరం న్యూస్)

గల్ఫ్ దేశం బహ్రెయిన్‌లో ఉపాధి నిమిత్తం పని చేస్తున్న ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం .తో బాధిత కుటుంబానికి గ్రామ పంచాయతీ 12వ వార్డు సభ్యులు ఆది శేఖర్ మానవతా దృక్పథంతో బియ్యం ను అందచేశారు..ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ ఎన్ ఆర్ ఐ సెల్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్, గీసా అనిత శ్రీనివాస్ కీసర లాస్య నవీన్ చెప్పురి శ్రీనివాస్ బాలయ్య రాజయ్య బుస కుమార్ నాంపల్లి రాజయ్య తదితరులు దేవరాజు కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామ పెద్దలు, స్థానికులు కూడా కుటుంబానికి అండగా నిలిచారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- 'కోఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు రుణాలపై అవగాహన"



పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో :నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం రాగినేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెద్దపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ మరియు ఆర్.బి.ఐ (=దీ×) సంయుక్త ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ సోమకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు.

**ముఖ్య అంశాలు:**

బ్యాంక్ మేనేజర్ సూచనలు:లి ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ మేనేజర్ నితిన్ కుమార్ మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులకు ఓటిపి (ర్యూ)లు, బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పకూడదని హెచ్చరించారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రైతులకు అవగాహన:లి రైతులు బ్యాంకుల ద్వారా పొందే రుణ సదుపాయాలు, ప్రభుత్వ పథకాలపై అప్పన్నపేట సీఈఓ తిరుపతి మరియు వారి సిబ్బంది రైతులకు సమగ్రమైన అవగాహన కల్పించారు.పాల్గొన్న ముఖ్యులు:లి ఈ సదస్సులో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు మరియు అధిక సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులను గమనిస్తూ, మోసగాళ్ల బారిన పడకుండా ఉండటమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ సోమకుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- **పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రేపు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జరగబోయే ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. గోదావరిఖని లోని రెడ్డి భవన్ లో ఎన్నికల విధులకు హాజరైన అధికారులకు సిబ్బందికి సంబంధిత వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ, ఎన్నికల కమిషన్ కు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూమ్స్ కి చేరె వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకో వాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. లింగ్ రోజు పోలింగ్ ఎవ్వరినీ రానివ్వకూడదని పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకు రాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు.





ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా సంఘటన జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి తెలియజేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశం లో గోదావరిఖని ఏసీపీ రమేష్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, లింగ మూర్తి, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు,, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

- **స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 10 పెద్దపల్లి జిల్లా

పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్ మరియు మంచిర్యాల జోన్‌లలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

పెద్దపల్లి జోన్ పరిధి:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలువివరాలు: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 డివిజన్లుమున్సిపాలిటీలలో మొత్తం 64 వార్డులుపోలింగ్ కేంద్రాలు:407పోలింగ్ లొకేషన్లు:126

మంచిర్యాల జోన్ పరిధి:

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్

క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలువివరాలు: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 డివిజన్లు మొత్తం వార్డులు:89 పోలింగ్ కేంద్రాలు:444 పోలింగ్ లొకేషన్లు:128

మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో:

మొత్తం పోలింగ్ కేంద్రాలు:851శీ సాధారణ పోలింగ్ కేంద్రాలు:513శీ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు:338

భద్రతా చర్యలు:

ఎన్నికల ముందు రోజు,ఎన్నికల రోజు మరియు ఫలితాల అనంతరం ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు




చేయడం జరిగింది. పెద్దపల్లి జోన్ పరిధిలో 5 ప్రాంతాల్లో, మంచిర్యాల జోన్ పరిధిలో 4 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద 24/7 నిఘా కొనసాగిస్తూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా చేపట్టిన చర్యలు (అమల్లోకి వచ్చిన నాటి నుంచి):1. నగదు :2 కేసులు2,58,000/- సీజ్

2. లిక్కర్ :105 కేసులు787.85 లీటర్లు సీజ్‌విలువ:?5,88,827.50/-3. గంజాయి :4 కేసులు2,100 గ్రాములు సీజ్,విలువ:?1,06,250/-

4. పిడిఎస్ బియ్యం :3 కేసులు3.5 క్వింటాళ్లు సీజ్‌విలువ:?8,750/-

మొత్తం సీజ్ విలువ:?9,58,827.50/-

మొత్తం 135 కేసుల్లో 282 మందిని బైండోవర్ చేయడం జరిగింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి కేసులు నమోదు చేయడం జరిగింది. గన్ లైసెన్స్ కలిగిన 21 మంది తమ ఆయుధాలను డిపాజిట్ చేయగా,1 లైసెన్స్ ట్రాన్స్‌ఫర్ చేయబడింది. 47 గన్ లైసెన్సులు బ్యాంకులకు సంబంధించినవిగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భద్రతా బలగాలు:డీసీపీలు:02అడిషనల్ డీసిపీ. 1ఏసీపీలు:07 సీఐలు:28 ఎస్ఐలు:86 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు/కానిస్టేబుళ్లు:596 హోంగార్డులు:195 ఆర్మ్డ్ సిబ్బంది:122 క్యూఆర్‌టి టీమ్స్:95రూట్ మొబైల్ పార్టీలు:69 ఇతర సిబ్బంది:సుమారు 298

మొత్తం సుమారు 1,500 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృత పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు. కంట్రోల్ రూమ్,క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలు, బెదిరింపులు, దాడులు, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ,ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

- **సర్పంచ్ వివాహ దినోత్సవ సందర్భంగా ....**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 09 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు వివాహ దినోత్సవ వేడుకలు, సీనియర్ జర్నలిస్ట్ పివీరావు జన్మదిన వేడుకలు గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 10 మంది పారిశుద్ధ్య కార్మికులకు, ఉద్యోగులకు, ఐదుగురు నిరుపేదలకు ఉచితంగా నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వీరిరువురిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బుర్ర తిరుపతి, కాపర్తి వెంకటేష్, కొండ్ర సుకుమార్, చిందం రమేష్, నల్లూరి లింగయ్య, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్, జ్యోతుల ప్రవీణ్, మల్యాల రమేష్, బొల్లపెల్లి సాయికుమార్, గాజు రఘుపతి, దొంతుల మణికంఠ, మీసేవ మహేందర్, సుంకే ప్రవీణ్, రిటైర్డ్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారాయణ, గౌతం శంకరయ్య, ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రెడ్డి రమేష్, రత్నాపూర్ లో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, తన్నీరు ప్రదీప్, పత్తి దామోదర్, సందవేన కుమార్, కొండు అంజన్న, బోగే సతీష్, నగునూరి సతీష్, సోమారపు కనకయ్య, మెడగొండ తిరుపతి, కొవ్వూరి శ్రీకర్, అమరగొండ శ్రీనివాస్, పీట్ల శేఖర్, దండే తిరుపతి, గుమ్మడి ప్రసాద్, కట్టెకోల ఓదెలు, సెంటినరీ కాలనీ లోని రామాలయం, సాయిబాబా దేవాలయంలో పూజారులు గోవర్ధనగిరి వేణుమనోహరచార్యులు, గోవర్ధనగిరి




శ్యామసుందరచార్యులు, వాలీ బాల్ టీం సభ్యులు డా.బొద్దుల జగన్, రోడ్డ శ్రీనివాస్, బుడిగె శ్రీధర్, బురుగు రాజు, బుద్దుల రవీందర్, ఆవునూరి శ్యామ్, దేవ శ్రీనివాస్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు శస్త్ర చికిత్సలు విజయవంతం



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్;

సుల్తానాబాద్ మండలానికి చెందిన 50 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది. గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ ఆమెను పరీక్షించగా గర్భాశయ ముఖద్వారం వద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి తీవ్రతను గమనించిన వైద్యులు వెంటనే అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి గడ్డను విజయవంతంగా తొలగించారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ అనసూయతో పాటు డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. అదేవిధంగా ఓదేల మండలానికి చెందిన 37 మరియు 41 సంవత్సరాల ఇద్దరు మహిళలు కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పరీక్షల అనంతరం ఇద్దరికీ గాల్ బ్లాడర్ నెక్‌లో స్టోన్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరికి అన్ని రకాల ముందస్తు పరీక్షలు నిర్వహించిన అనంతరం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ అమర సింహా రెడ్డితో పాటు జనరల్ సర్జన్లు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ మూడు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఆసుపత్రి సేవలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## 12 న జరిగే సార్వత్రిక సమ్మె ను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలి

- **మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలి.**
- **మారుపేర్లు విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటు లకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్.**
- **డిస్మిస్ ఐన కార్మికులకు ఒక సారి అవకాశం కల్పించాలని డిమాండ్.**
- **జిడికె 11 వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో జేఏసీ నాయకుల పిలుపు.**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11 వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో జేఏసీ నేతలు మడ్డి ఎల్లా గౌడ్, టి.రాజిరెడ్డి, కచ్చకాయల సదానందం, మాదాసు రాంమూర్తి, ఐ. కృష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుంచి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసిందని, వీటి అమలు వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని ముఖ్యంగా వేజ్ బోర్డు ఒప్పందాలు ఉండవని, సర్వీస్ గ్రాట్యుటీ, సి.ఎం.పి.ఎఫ్, బోనస్ లు రద్దు అయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. అదే విధంగా సింగరేణి లో కొత్త గనులు రాక ఉన్న గనులు మూత పడుతున్నాయని, కొత్త గనులు సింగరేణి కి దక్కె విధంగా చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి లో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకుండా యాజమాన్యం అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికులను అన్ ఫిట్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా మారుపేర్లు విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటు లకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. పెర్క్స్ పై ఇన్ కం ట్యాక్స్ ను యాజమాన్యం చెల్లించకుండా కార్మికుల వేతనాల నుంచి వేలాది రూపాయలు కట్ చేస్తున్నారని వారు ఆరోపించారు. డిస్మిస్ ఐన కార్మికులకు ఒక సారి అవకాశం కల్పించాలని తదితర డిమాండ్ లపై సమ్మె కు పిలుపు నివ్వడం జరిగిందని, ఇట్టి సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో జేఏసీ నాయకులు ఆరెల్లి పోషం, నాయిని శంకర్, గొడిశల నరేశ్, ఈదునూరి నరేశ్, నూనె కొంరయ్య, వడ్డెపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ..

- **ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి ..ఎస్పీ రోహిత్ రాజు**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఫిబ్రవరి 1 (అక్షరం న్యూస్)

జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు బుధవారం జరగనున్న పోలింగ్ నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలలో నిరంతర నిఘా కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రలోభాలకు గురి చేసే వారిపై నిఘా పెట్టాలని అన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వైరా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు.




# విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలి

- **విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి**
- **శనిగారపు రజినీకాంత్ రాష్ట్ర అధ్యక్షులు**

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్

భారత విద్యార్థి ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం జరిగింది విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువులకు సరియైన సమయంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినంక రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు చదువులకు దూరమైన పరిస్థితి ఉంది అధికారంలోకి వచ్చాక గత సంవత్సరం బడ్జెట్లో 7.8శాతం మాత్రమే కేటాయించారు ఈ బడ్జెట్ విద్యారంగ అభివృద్ధికి సరిపోదు కొఠారి కమిషన్ ప్రకారం పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు సమరమైన విద్య అందాలంటే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని అన్నారు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ గురుకులాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయి విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనం అందడం లేదు మరియు యూనివర్సిటీలలో జెఎన్టి కళాశాలలో పూర్తిస్థాయిలో లెక్చరర్స్ లేని పరిస్థితి ఉంది కావున ఈ సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర నికి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని మరియు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లెల ప్రశాంత్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్,సతీశ్ తదితరులు పాల్గొన్నారు




## నేడు శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు.......




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్)

ఖమ్మం గుట్టల బజార్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణ రామ మందిరంలో ఈ నెల 11న బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరాముల జగదీశ్వర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత ప్రముఖ స్త్రీ స్వర గాయకులు డాక్టర్ దీక్షిత్ సుబ్రహ్మణ్యంచే అన్నమయ్య కీర్తనలు, శ్రీరాముల జగదీశ్వర రావుచే భక్త రామదాసు కీర్తనలు, చిరంజీవి శ్రీరాముల ధీయాన్షి నృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్స్ అండ్ సెషన్స్ జడ్జి బి.రాజ గోపాల్, కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ ఛైర్మన్ మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ఆరాధ్య ఎమర్జెన్సీ హాస్పిటల్ ఎమ్ డి డాక్టర్ ఎం.కోటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త దేవత రాజారావు హాజరు కానున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో 59 డివిజన్లలో నేడు ఎన్నికలు

- **సమ్మక్క జాతర ఎఫెక్ట్ తో తగ్గిన అభ్యర్థులు.. వివిధ పార్టీలకు అభ్యర్థుల కొరత.. ఈసారి పెద్దగా ఖర్చు లేకుండానే ముగుస్తున్న ఎన్నికలు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో బుధవారం 59 డివిజన్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకటవ డివిజన్లో ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. దాంతో మొత్తం 60 డివిజన్లకు గాను 59 డివిజన్లకు మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో గతంలో 50 డివిజన్లో ఉంటే ఈసారి 60 డివిజన్లు చేశారు. మహిళా రిజర్వేషన్లు అమలు చేయడంతో దాదాపు 50% మహిళలు ఈ ఎన్నికల్లో పాల్గొంటున్నారు. చాలా డివిజన్లో మహిళ రిజర్వేషన్ కావడంతో పోటీ పడాలనుకున్న రాజకీయ నాయకులు అందరికీ ఆశ భంగం కలిగింది. అయితే చాలామంది నాయకులు తమ భార్యలను పోటీలోకి దింపుతున్నారు. ఈసారి సమ్మక్క జాతర రావడంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పెద్దగా స్పందన కనిపించలేదు. సమయం బాగా తక్కువగా ఉండడంతో కూడా కొందరు పోటీకి సంసిద్ధం కాలేకపోయారు. దీంతో చాలా డివిజన్లో ముగ్గురు నలుగురు ఆరుగురు అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తున్నారు. గతంలో పెద్ద ఎత్తున పోటీపడేవారు. ఈసారి డివిజన్లు పెంచడం వల్ల కూడా పోటీ తగ్గినట్టుగా భావించాల్సి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ మొత్తం 60 డివిజన్లలో పోటీ చేస్తుండగా టిఆర్ఎస్ 56 బిజెపి 35 ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 30 పైగా డివిజన్లో పోటీ చేస్తున్నారు. అంతేకాకుండా పొందరు వివిధ పార్టీల నుంచి రెబల్ అభ్యర్థులుగా బరులో దిగారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి ఈసారి కూడా ఎస్సీ కావడంతో మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్ తో పాటు సింగరేణి రిటైర్డ్ జియం కలవల నారాయణ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు మహంకాళి స్వామి పోటీపడుతున్నారు మరో వైద్యుడు దామెర అనిల్ కుమార్ కూడా ఈసారి మేయర్ అభ్యర్థిగా బరి లో దిగుతున్నట్టు తెలిసింది. టిఆర్ఎస్ పార్టీ గత వైభవన నిలబెట్టుకోవడానికి శత విధాలుగా ప్రయత్నిస్తోంది మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే కోర్కంటి చందర్ శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచార బాధ్యతలు విజయం సాధించే బాధ్యతలన్నీ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ భుజస్కందాలపై మోస్తున్నారు. ఈ ప్రచారానికి మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆర్కర వేణుగోపాల్ కార్నర్ మీటింగ్లో పాల్గొని ప్రచారం చేశారు. బిజెపి ఏకంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని రప్పించి ప్రచారం చేశారు. అయితే అన్ని పార్టీల్లోనూ రెబల్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు సరైన అభ్యర్థులకు టికెట్లు ఇవ్వలేదని అభిప్రాయం కూడా అన్ని పార్టీల్లో వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీలో రెబల్ అభ్యర్థులను బహిష్కరించారు. ఈసారి ప్రచారానికి తక్కువ సమయం మాత్రమే ఉండడంతో అభ్యర్థులకు ఖర్చు కలిసి వచ్చింది. ఇలా నామినేషన్లు అయిపోయాయో లేదో ప్రచారం కూడా ముగిసినట్టుగా అయిపోయింది. ప్రచార రథలతో కూడా కొందరు అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో ఇల్లు తిరగడం సాధారణమైపోయింది. ఈసారి ఎన్నికల్లో కొందరి సింగరేణి ఉద్యోగులు కూడా పాల్గొంటున్నారు. ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం లో కూల్చివేతలు ఏ మేరకు ప్

ప్రభావం చూపిస్తాయి అనేది ఫలితాల తర్వాత వెలువడే అవకాశం ఉంది. మొత్తానికి రామగుండంలో లక్ష డెబ్బై తొమ్మిది వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 13వ తారీకు ఓట్ల లెక్కింపు శారద నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తున్నారు. కొందరు అభ్యర్థులు డబ్బులు రెండు రోజులుగా పంచుతున్నట్టు తెలుస్తోంది. ఓటర్లు కొంతమంది కూడా అభ్యర్థులు డబ్బులు ఎంత ఇస్తారు అని ఎదురుచూస్తున్నారు. తమ ఇళ్లలో ఉన్న ఓట్లు ఎన్ని తమకు వచ్చే డబ్బులు ఎన్ని అని లెక్కలు పెట్టుకుంటున్నారు అయితే ఈసారి అభ్యర్థులు పెద్దగా డబ్బులు ఇవ్వడం లేదని తెలిసింది. రామగుండం కార్పొరేషన్ లో ఎన్ని సీట్లు ఏ పార్టీ గెలుస్తుంది అనే విషయంలో ఉత్కంఠ నెలకొన్నది. ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా మారాయి.







# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి..
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో
- వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ..
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు..
- సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్..





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్) జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఫిబ్రవరి 11 బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాధ్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ, రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రాష్ట్ర స్థాయిలో జిల్లా గౌరవం పెంచేలాక్రీడాకారుల ప్రదర్శన ఉండాలి...
- సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్..






ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ 10 (అక్షరం న్యూస్) సీఎం కప్ 2025-26 రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రస్తుత సంవత్సరం కనీసం75 మెడల్స్ వచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. ఖమ్మం జిల్లా కలెక్టర్, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం క్రీడా జ్యోతి వెలిగించి, ప్రారంభ సూచకంగా బెలూన్లను గాలిలో ఎగురవేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పోటీలలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 44 రకాల క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, ఇక నుంచి పోటీ మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. క్రీడాకారులు ప్రతి ఒక్కరు బలంగా విజయం సాధిస్తామని విశ్వాసంతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, మన వంతు వంద శాతం ప్రయత్నం చేయడం మన బాధ్యతని అన్నారు. క్రీడలలో గెలిచినప్పుడు పొంగి పోవడం, ఓడిపోయినప్పుడు కృంగి పోవడం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రీడా స్ఫూర్తి కల్గి ఉండాలని, ఈ స్ఫూర్తి మనకు జీవితకాలంలో చాలా అంశాలలో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలలో 47 మెడల్స్ సాధించారని, ప్రస్తుత సంవత్సరం 75 మెడల్స్ సాధన లక్ష్యంగా క్రీడాకారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ బృందాలను పంపే విధంగా క్రీడా కోచ్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్రీడా జెండాను ఎగురవేశారు. ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారిణి చైతన్య జైని, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.






# శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

- ముఖ్య అతిథిగాపాల్గొన్న సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 /తల్లాడ (అక్షరం న్యూస్) తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామంలో రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ నాయకులు రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు పండ్ల మొక్కలను నాటి, పండ్లు,స్వీట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శీలం కోటారెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లోను, రాజకీయాల్లోనూ రాణిస్తున్న ఆయన ఎంతోమందికి చేయూతగా ఉన్నారని అన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, వార్డు మెంబర్లు పసుపులేటి రత్తయ్య,శీలం అంజి రెడ్డి, నంధ్యాల జమున, కిన్నెర తిరుపతమ్మ,, శ్రీకృష్ణ, బ్రహ్మ రెడ్డి , మధుసూదన్ రాజు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయంతో పనిచేయాలి...

- అడిషనల్ డీసీపీ (లాడఆర్డర్) ప్రసాద్ రావు





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్) మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ (లాడఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు. వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యట్నుక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వైరాలోని వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ముగిసిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. సెక్షన్ 163 బిఎన్ ఎన్ ఎస్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రల పరిసరాల్లో గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.




## ఇప్పడ కెనడా వంతు వచ్చింది

**ఇరుదేశాల మధ్య వంతెనపై ట్రంప్ పేచీ**



వాషింగ్టన్,ఫిబ్రవరి10 కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు అమెరికా నుంచి పొందిన అన్ని ప్రయోజనాలకు ప్రతిఫలంగా తిరిగి తమకు మూల్యం చెల్లించాలని.. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ నుంచి పొందిన వాటికి పూర్తి పరిహారం చెల్లించేవరకు కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ను అమెరికాలోని మిచిగాన్‌తో కలిపే గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెన ను బ్లాక్ చేస్తామని బెదిరించారు. 2014 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా తెలివి తక్కువగా ఆలోచించి ఈ వంతెన నిర్మాణానికి కావల్సిన మినహాయింపులు ఇచ్చారని ట్రంప్ విమర్శించారు. వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో సగమైనా అమెరికాకు చెల్లించాలని, లేదా వంతెనపై ఇరుదేశాలకు సమాన యాజమాన్య హక్కులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కెనడాకు సూచించారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో ఇరుదేశాల మధ్య ఇటీవల తలెత్తిన విభేదాల గురించి ట్రంప్ మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ దేశం నుంచి పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి కెనడా వసూలు చేస్తున్న సుంకాలు ఆమోదయోగ్యమైన రీతిలో లేవని ట్రంప్ మండిపడ్డారు. అమెరికాను కాదని చైనాతో వ్యాపారం చేసేందుకు ఆ దేశం మొగ్గు చూపడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి వారు మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. వంతెన ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ ప్రకారం.. డెట్రాయిట్ నదిపై ఏర్పాటుచేసిన గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెనను కెనడియన్ ప్రభుత్వానికి చెందిన విండ్సర్-డెట్రాయిట్ బ్రిడ్జ్ అథారిటీ అనే సంస్థ నిర్మించింది.దీనికి అక్కడి ప్రభుత్వమే నిధులు సమకూర్చింది. ఈ ఏడాదిలో దీనిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ప్రకటనపై కెనడా ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం.. సిట్ విచారణతో రంగంలోకి దిగిన ఇడి



తిరుమల,ఫిబ్రవరి10 శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీ ఆర్థిక అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగినట్లు సిట్ విచారణలో తేలడంతో పీఎంఎల్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. ఈ వ్యవహారంలో వందలాది కోట్లు చేతులు మారడంపై ఈడీ విచారణ జరపనుంది. అలాగే, మనీ ట్రయల్‌పైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దృష్టిసారించనున్నారు. కాగా, 2019 నుంచి 2024 వరకు టీటీడీకి సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేల్చింది. ఈ నెయ్యి విలువ సుమారు రూ. 235 కోట్లుగా అంచనా. నెయ్యి కల్తీ వ్యవహారంలో విచారణ ముగించిన సిట్.. ఛార్జ్‌షీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వారిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు ఉన్నారు. టెండర్లలో అక్రమాలు, హవాలా మార్గాల ద్వారా లంచాలు, అక్రమ లావాదేవీలు జరిగినట్లు విచారణలో బయటపడింది. ఈ క్రమంలో ఆర్థిక అక్రమాలు, నిధుల మళ్లింపుపై ఈడీ విచారణ చేపట్టనుంది. ఈ కేసుతో సంబంధం ఉన్న వారికి ఈడీ.. త్వరలోనే నోటీసులు జారీ చేసి విచారించనున్నట్లు సమాచారం.

## బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు

**యువత తీరుపై సజ్జన్నార్ హెచ్చరికలు**


హైదరాబాద్,ఫిబ్రవరి10 బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు చేస్తున్న యువతకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. నగరంలో యువకులు బైక్‌పై చేస్తున్న ప్రమాదకర విన్యాసాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో సీపీ సజ్జన్నార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. వాహనాలను బాధ్యతాయుతంగా నడపాలని సూచించారు. బైక్ మీద చేసే ఈ చిత్రవిచిత్రమైన విన్యాసాలు చూడటానికి థ్రిల్లింగ్‌గా అనిపించవచ్చని.. కానీ అవి క్షణాల్లో ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయని ఆయన హెచ్చరించారు. బైక్ మీద చేసే విన్యాసం.. నూరేళ్ల ఆయుష్షుకు వినాశనం అంటూ ఆయన పేర్కొన్నారు. చిన్న ప్రమాదం జరిగినా జీవితాంతం మంచానపడాల్సి వస్తుందని సీపీ అన్నారు. అంతేకాకుండా, మీ వల్ల ఇతరులు కూడా ప్రమాదాలబారిన పడొచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం.. రోడ్డు మీద హీరోయిజం చూపించాలనే ఆశతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సజ్జనార్ సూచించారు. బైక్‌పై స్టంట్లు చేస్తూ వెనుక కూర్చున్న వ్యక్తుల ప్రాణాలను కూడా రిస్క్‌లో పెడుతున్న ఈ చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వాటి వల్ల కేసుల పాలై సమస్యలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. 'బాధ్యతగా డ్రైవ్ చేయండి' అంటూ సీపీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## మారుతీ కార్ల సర్వీస్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**భారీగా దగ్ధమైన కార్లు...పెద్ద ఎత్తున నష్టం**

హైదరాబాద్,ఫిబ్రవరి10 హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రముఖ కార్ల కంపెనీ సర్వీస్ సెంటర్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పలు కార్లు దగ్ధమయ్యాయి. రాజేంద్రనగర్ మారుతీ సుజుకీ సర్వీస్ సెంటర్‌లో ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భారీ అగ్ని ప్రమాదం కారణంగా పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ప్రమాదంలో పలు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను ఆర్పేశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, రెండు ÷ర్ ఇంజిన్లతో మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో ఆ ఎ÷-లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి.

# ఎన్నికలంటేే....డబ్బునోళ్ల దందా !



హైదరాబాద్,ఫిబ్రవరి 10 : ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థలదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లేటం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబయ్యింతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# లోక్‌సభ స్పీకర్ అంటే ఒక జడ్జి లా ఉండాలి

**ఓంబిర్లాపై అవిశ్వాసం విచారకరం**

**కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**

విజయవాడ,ఫిబ్రవరి10 లోక్‌సభ స్పీకర్ అంటే ఒక జడ్జి లా ఉండాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. అన్ని పక్షాలను కలుపుకుని ముందుకు వెళ్లే వారు స్పీకర్.. అని, అయితే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం రావడం విచారకరం అన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దౌర్భాగ్యం.. నిన్న బెయిల్ కోసం వెళ్ళిన రాజ్ కేసిరెడ్డి ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర విభజన జరిగాక రాష్ట్ర దుస్థితిని సూచిస్తుందని పేర్కొన్నారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా.. చంద్రబాబు తల్లిని ఉద్దేశించి తిట్టడం జగన్ ఖండించకపోయిన, నేను తీవ్రంగా ఖండిస్తున్నాన ని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది.. ఫుల్ మెస్ ఛార్జీలు, స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ లు రాక ఇబ్బందులు పడుతున్నారు అని చింత మోహన్ వెల్లడించారు. అయితే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి పేరుతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు అందించిన సౌకర్యాలను ఈ ప్రభుత్వం నిలిపేసిందని మాజీ కేంద్రమంత్రి చింత మోహన్ పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే విధానాలు అవలంభిస్తుంది.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ లు తిరిగి ప్రారంభించాలని డిమాడ్ చేశారు. 2029లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యార్థులకు సంబంధించి రావాల్సిన అన్నీ ముఖ్యమంత్రితో నేను సంతకం చేయిస్తాను అని తెలియజేశారు.

## కొండాపూర్‌లో జంగమోని కుంటకు మోక్షం

మట్టి నింపి ఆక్రమించిన భూమి స్వాధీనం

హైడ్రా చర్యలతో స్థానికుల హర్షం

హైదరాబాద్,ఫిబ్రవరి10: హైదరాబాద్ కొండాపూర్ ప్రాంతంలో ఉన్న జంగంకుంట ఆక్రమణలపై హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. సుమారు రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడుతూ.. అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టింది. శేరిలింగం పల్లి మున్సిపల్ కార్యాలయం- మదీనగూడ మార్గంలో జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. సర్వే నెంబర్ 134 పరిధిలో ఉన్న జంగమోనికుంటను పూర్తిగా మాయం చేస్తూ.. ఆక్రమణదారులు మట్టితో నింపి చదును చేసినట్లు అధికారులు గుర్తించారు. జంగమోనికుంట చెరువును నాశనం చేసి భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధం చేసినట్లు హైడ్రా గుర్తించింది. ఈ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై కేసులు నమోదు చేశారు. హైడ్రా బృందం రెవెన్యూ అధికారులతో కలిసి జంగమోనికుంట వద్ద జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, భూమి స్థితిగతులను పూర్తిగా పరిశీలించింది. అక్రమ కబ్జాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసుల సహకారంతో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను హైడ్రా సిబ్బంది ప్రారంభించింది. భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, జల వనరులను రక్షించడమే లక్ష్యంగా హైడ్రాపై ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

## పుస్తక వివాదంపై స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

పుస్తకం ఇంతవరకు పబ్లిష్ కాలేదని వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 మాజీ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణెళి మంగళవారం తన పుస్తకం ' ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టనీ' పుస్తక వివాదంపై తొలిసారిగా స్పందించారు. ప్రచురించబడని పుస్తకంపై ఇటీవల పార్లమెంట్ బ్జడెట్ సమావేశాల్లో వివాదం చెలరేగింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ పుస్తకంలో, మోడీ ప్రభుత్వం చైనాతో ఘర్షణ సమయంలో సమర్థవంతంగా వ్యవహరించలేదని ఉందని ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నరవాణెళి మౌనాన్ని వీడారు. 'ఇది పుస్తక స్థితి' అని పుస్తక పబ్లిషర్ పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా సోషల్ మీడియా పోస్టును ఆయన షేర్ చేశారు. 'ఈ పుస్తకం ప్రచురణ హక్కులు తమవేనని, పుస్తకం ఇంకా ప్రింటింగ్‌కు వెళ్లలేదని, ప్రింట్, డిజిటల్, పీడీఎఫ్ లేదా ఏ రూపంలోనూ మేము ఎక్కడా విడుదల చేయలేదని పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా వెల్లడించింది. ఇదే సమయంలో ఇంటర్నెట్‌లో సర్క్యులేట్ అవుతున్న అనధికారిక ప్రింట్లు కాపీరైట్ ఉల్లంఘన కిందకు వస్తాయని, వెంటనే వాటిని ఆపాలని చెప్పింది. ఇప్పుడు ఇదే విషయాన్ని నరవాణెళి కూడా చెబుతున్నారు.కొన్ని రోజులు క్రితం రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఈ పుస్తకం కాపీని చూపిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2020 లడఖ్‌లో భారత్-చైనా ఘర్షణ సమయంలో భారత ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించలేదనే విషయాలు ఇందులో ఉన్నాయని ఆరోపణలు చేశారు. ఈ పుస్తకం అధికారికంగా విడుదల కాలేదని చెబుతూ లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ పుస్తకంలోని భాగాలను చదివేందుకు అనుమతించలేదు.

## గోషామహల్‌లో భారీగా నగదు పట్టివేత

**అనుమానాస్పదంగాఉ ఉన్న ముగ్గురి అరెస్ట్**

హైదరాబాద్,ఫిబ్రవరి10 గోషామహల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ మొత్తంలో నగదు పట్టుకున్నారు. సోమవారం సాయంత్రం గోషామహల్ గ్యాన్‌బాగ్ కాలనీలోని గోకుల్ గోల్డ్ ఎలక్ట్రిక్ ఐటమ్స్ షాప్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా సంచులతో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వీరిని ఆపి పరిశీలించగా.. సంచుల్లో భారీగా డబ్బు ఉన్నట్లు బయటపడింది.తనిఖీలో మూడు సంచుల్లో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం నగదు విలువ రూ.76,87,650గా నిర్ధారణైంది. నగదు తరలింపు తీరు అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. అనుమానితులను జ్యోతిరామ్, గణపతి రామ్, మహేందర్‌లుగా పోలీసులు గుర్తించారు. ముగ్గురినీ గోషామహల్ పోలీస్‌స్టేషన్ కు తరలించి నగదుపై విచారణ చేపట్టారు. విచారణ సమయంలో అనుమానితులు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు నగదుకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను సమర్పించలేక పోయారు. దీంతో నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై గోషామహల్ ఇన్‌స్పెక్టర్ స్పందిస్తూ.. స్వాధీనం చేసుకున్న నగదును ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. అక్రమ నగదు తరలింపులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# డయాబెటిస్ వచ్చేందుకు చాలా ఏళ్ల ముందే ఈ లక్షణాలు కనిపిస్తాయి..!

మన ఆరోగ్యంలో చిన్న చిన్న మార్పులు జరుగుతున్నప్పటికీ వాటిని మనం అంతగా పట్టించుకోం. కానీఈ మార్పులే కొన్నిసార్లు తీవ్ర అనారోగ్యాన్ని సూచిస్తాయి. లక్షణాలు కనబడకుండా చిన్న చిన్న మార్పులతో వచ్చే అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ ఒకటి. ఈ వ్యాధి చాలా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. శక్తి స్థాయిలు తగ్గడం, నరాలు, చూపు, రోగనిరోధక శక్తిపై మొదటగా ప్రభావాన్ని చూపిస్తుంది. కానీ ఈ లక్షణాలను ఎవరూ పట్టించుకోరు. నిజానికి డయాబెటిస్ వచ్చే ముందు నుండే శరీరం మెటాబాలిక్ ఒత్తిడిని సూచించడం మొదలుపెడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం టైప్ 2 డయాబెటిస్ వచ్చే 13 సంవత్సరాల ముందు నుండే శరీరంలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం మొదలవుతుంది. అలాగే చిన్న వయసులో రోగనిరోధక శక్తిలో వచ్చే మార్పులు టైప్ 1 డయాబెటిస్ ను సూచిస్తాయి. డయాబెటిస్ బారిన పడే ముందు మన శరీరంలో రోజువారి ఆరోగ్యంలో వచ్చే చిన్న చిన్న మార్పుల గురించి తెలుసుకుందాం.




### శరీరం భారంగా అనిపించడం..

డయాబెటిస్ నిర్ధారణకు ముందే గుండెపై ఒత్తిడి మొదలవుతుంది. ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుండె పనితీరును ప్రభావితం చేస్తుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, విశ్రాంతి తీసుకున్నప్పటికీ అలసటగా ఉండడం, మెట్లు ఎక్కేటప్పుడు శరీరం భారంగా అనిపించడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. చాలా మంది వీటిని పని ఒత్తిడి, వయసు పైబడడం వల్ల ఇలా జరుగుతుందని భావిస్తారు. అలాగే మెటబాలిక్ అసమతుల్యత కారణంగా నరాలలో, చర్మంలో మార్పులు వస్తాయి. పాదాలు, వేళ్లల్లో మంట, తిమ్మిర్లు రావడం, మెడ, చంకలు వంటి భాగాల్లో చర్మం నల్లగా మారడం, చర్మం పొడిగా, దురదగా ఉండడం వంటివి జరుగుతాయి. ఇవన్నీ కూడా చాలా నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కనుక వీటిని ఎవరూ అంతగా పట్టించుకోరు. తద్వారా డయాబెటిస్ తీవ్రత పెరుగుతుంది.

### రోగ నిరోధక శక్తి తగ్గడం..

రక్తంలో గ్లూకోజ్ నియంత్రణ సరిగ్గా లేకపోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. తెల్లరక్తకణాల పనితీరు దెబ్బతింటుంది. దీంతో తరచూ యూరిన్ ఇన్ఫెక్షన్ లు రావడం, దంతాలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్ లు రావడం, తరచూ ఫంగల్ ఇన్ఫెక్షన్ లు రావడం, చిన్న ఇన్ఫెక్షన్ లు కూడా ఆలస్యంగా తగ్గడం వంటివి జరుగుతాయి. ఇక గ్లూకోజ్ లో వచ్చే మార్పులు కంటిచూపుపై కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. కళ్లు మసకగా కనిపించడం, చూపులో మార్పు రావడం వంటివి జరుగుతాయి. స్క్రీన్ ఎక్కువగా చూడడం వల్ల ఇలా జరుగుతుందని అనుకుంటారు. కానీ శరీరంలో మెటబాలిక్ అసమతుల్యతల వల్ల కూడా ఇలా జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక శరీరంలో కనిపించే ఈ మార్పులను గుర్తించడం చాలా అవసరం. లక్షణాలు మరీ ఎక్కువగా ఉంటే వైద్యుడిని సంప్రదించి ఫాస్టింగ్ గ్లూకోజ్, ఎహెచ్1ఏ వంటి రక్తపరీక్షలు చేయించుకోవాలి. జన్యుపరంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉన్న వారు ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. డయాబెటిస్ ప్రారంభ దశలో ఉన్నప్పుడే గుర్తించడం వల్ల చికిత్స, జీవనశైలిలో మార్పుల కారణంగా వ్యాధి తీవ్రత పెరగకుండా ఉంటుందని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ ఈ ఆహారాలను తీసుకోవాల్సిందే..!



మన శరీరం సక్రమంగా పనిచేయడానికి సహాయపడే అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒకటి. ఇవి మన శరీరంలో అతి ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తాయి. వ్యర్థాలను బయటకు పంపించడం, రక్తపోటును అదుపులో ఉంచడం, శరీరంలో ద్రవాలను సమతుల్యంగా ఉంచడం, శరీర జీవక్రియలకు మద్దతు ఇవ్వడం వంటి అనేక విధులను మూత్రపిండాలు నిర్వర్తిస్తాయి. అయితే ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. జంక్ ఫుడ్ ను, ప్రాసెస్ చేసిన ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతోంది. దీంతో మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటోంది. వాటి పనితీరు కూడా తగ్గుతోంది. మూత్రపిండాల ఆరోగ్యంపై మొత్తం శరీరం ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముఖ్యమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### కీరదోస, నిమ్మకాయలు..

మనకు చాలా తక్కువ ధరలో ఏడాది పొడవునా లభించే కూరగాయల్లో కీరదోసకాయ ఒకటి. వీటిలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. కీరదోసకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కీరదోసకాయలలో పొటాషియం తక్కువగా ఉంటుంది కనుక మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు కూడా వీటిని తీసుకోవచ్చు. నిమ్మకాయలు కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య నుండి కూడా బయటపడవచ్చు. నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చేయడంలో దోహదపడుతుంది. రోజూ గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యంతోపాటు వాటి పనితీరు కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మూత్రపిండాల కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి.

### కొత్తిమీర..

అలాగే కొత్తిమీరను తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది. శరీరంలో ఉండే అదనపు ద్రవాలు, వ్యర్థాలు, విషాలు మూత్రం ద్వారా బయటకు పంపించడంలో కొత్తిమీర ఎంతో సహాయపడుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. కొత్తిమీరలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులను తగ్గించడంతో పాటు కణజాల నష్టం జరగకుండా కాపాడడంలో కూడా సహాయపడతాయి. దీనిలో నైట్రేట్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ఉపయోగపడతాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అలాగే మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

అంతేకాకుండా ఈ ఆహారాలను తీసుకుంటూనే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం, నీటిని తాగడం, ధూమపానాన్ని మానేయడం వంటివి చేయడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు కూడా రాకుండా ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. ఎప్పటికప్పుడు వీటిని తీసుకోవాల్సిందే..!

మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపించడం, శరీర జీవక్రియల ను నిర్వహిం చడం, జీర్ణక్రియకు మద్దతు ఇవ్వడం, శరీరానికి అవసరమైన పోషకాలను నిల్వ చేయడం ఇలా అనేక రకాల విధులను ప్రతిరోజూ నిర్విరామంగా నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కనుక కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కొన్ని సులభంగా తయారు చేసుకునే పానీయాలను తీసుకోవడం ద్వారా కాలేయాన్ని శుభ్రపరుచుకోవడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.




### నీరు, గ్రీన్ టీ..

కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నీటిని ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు శరీరం నుండి విషాలు ఎక్కువగా బయటకు తొలగిపోతాయి. అలాగే క్రీమ్, చక్కెర వంటివి లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చేయడంలో సహాయపడతాయి. దీంతో ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. క్రమం తప్పకుండా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో మనకు దోహదపడతాయి.

### బీట్ రూట్, నిమ్మకాయ..

బీట్‌రూట్ రసం కూడా కాలేయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయానికి ఒక సహజ టానిక్ లాగా పని చేస్తుంది. బీట్‌రూట్ రసంలో ఉండే బీటాలైన్లు, నైట్రేట్లు కాలేయం నిర్విషీకరణ ఎంజైమ్‌లను పెంచుతాయి. బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయ వాపు తగ్గుతుంది. అలాగే ఆకుకూరలు, క్యారెట్లు, సెలెరీ వంటి వాటితో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల కాలేయంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియతో పాటు కాలేయం ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. రోజూ ఒక గ్లాస్ నిమ్మకాయ నీరు తాగడం వల్ల కాలేయం సహజంగా శుభ్రపడుతుంది. నిమ్మకాయ నీరే అని చాలా మంది తేలికగా తీసుకుంటారు.

# బనానా షేక్ లేదా అరటి పండ్లు.. రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?



మన ఆరోగ్యానికి అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. అరటిపండ్లల్లో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుంది. పేగు ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి సులభంగా జీర్ణమవుతాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అల్పాహారంగా, చిరుతిండిగా లేదా జిమ్ చేసిన తరువాత వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే కొంత మంది అరటిపండును నేరుగా తినడానికి ఇష్టపడరు. అరటిపండ్లతో బనానా షేక్ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. అయితే అరటిపండ్లను నేరుగా తినడం మంచిదా.. స్నాక్స్ రూపంలో తీసుకోవడం మంచిదా.. అన్న సందేహాలు కూడా మనలో చాలా మందికి వస్తూ ఉంటాయి.

### మిల్క్ షేక్ వద్దు..


అరటిపండును ఏ విధంగా తీసుకోవడం మన ఆరోగ్యానికి, జీర్ణవ్యవస్థకు మంచిదో.. నిపుణులు దీని గురించి ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అరటిపండును ఏ రూపంలో తీసుకోవాలో వ్యక్తి శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అరటిపండును నేరుగా తీసుకోవడం మంచిది. జిమ్ కి వెళ్లే వారు, భారీ వ్యాయామాలు చేసే వారికి క్యాలరీలు ఎక్కువగా అవసరమవుతాయి. కనుక వ్యాయామాలు చేసేవారు అరటిపండును మిల్క్ షేక్ రూపంలో తీసుకోవడం మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఆయుర్వేదం ప్రకారం అరటిపండును నమలి తినడం మంచిదని వారు చెబుతున్నారు. అరటిపండును నమలడం వల్ల లాలాజలంలో ఉండే సమ్మేళనాలు సక్రియం చేయబడతాయి. దీంతో జీర్ణక్రియ సులభతరం అవుతుంది.

### జీర్ణ క్రియకు ఆటంకం..

అరటిపండును నమలడం వల్ల దానిలో ఉండే మొత్తం పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. అరటిపండుతో స్మూతీ, షేక్ వంటివి చేసి తీసుకోవడం వల్ల దానిని నమలాల్సిన అవసరం లేదు. ఇది జీర్ణవ్యవస్థపై అదనపు భారాన్ని కలిగిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఆయుర్వేదం ప్రకారం రెండు రెండు వేరువేరు పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల శరీర సహజ సమతుల్యం దెబ్బతింటుంది. అరటిపండును పాలతో కలిపి మిక్స్ చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో కఫం పెరుగుతుంది. ఇది సైనస్, జలుబు, అలర్జీ వంటి వాటికి దారి తీస్తుంది. బనానా షేక్ పొట్టలోకి చేరిన తరువాత అరటిపండులో ఉండే మాలిక్, సిట్రిక్ ఆమ్లాలు పాలతో కలిసి పెరుగుగా మారుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. బనానా షేక్ జీర్ణం అవ్వడానికి సమయం పట్టడంతో పాటు పోషకాలను కూడా శరీరం సరిగ్గా గ్రహించదు. కనుక అరటిపండును నేరుగా తీసుకోవడమే మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాలరీలు ఎక్కువగా కావాల్సిన వారు అరటిపండును తిన్న రెండు గంటల తరువాత పాలు తాగడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

ఇలా చేయడం వల్ల జీర్ణ సమస్యలు రాకుండా ఉండడంతో పాటు శరీరానికి పోషకాలు కూడా చక్కగా అందుతాయి. పొట్ట సంబంధిత సమస్యలతో బాధపడే వారు బనానా షేక్ ను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# ఈ నడక గుండెకు భరోసా



తిండి కలిగితే కండ కలదోయ్ అన్నట్టే, కొవ్వు పెరిగితే.. గుండె జబ్బు కలుగోయ్ అంటున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. గుండె ఆరోగ్యానికీ, శరీరంలో కొవ్వుకీ సంబంధం ఉంది. గుండెలో ఉన్న సమస్యకు, శరీరంలో ఉన్న కొవ్వుకి ఒకటే పరిష్కారం. వ్యాయామం. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టు. గుండె ఆరోగ్యాన్ని పెంచుకునే వ్యాయామం చేస్తూ.. కొవ్వుని తగ్గించేలా కొన్ని నియమాలు పాటిస్తే డబుల్ బెనిఫిట్స్ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అదేమిటంటే... ట్రెడ్ మిల్ మీద కేవలం పరుగే కాక నడకనూ అలవాటు చేసుకోవాలి.

రోజువారీగా ట్రెడ్ మిల్ మీద పరుగెత్తే సమయంలో పది నుంచి పన్నెండు శాతం తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఈ సమయాన్ని నడకకు కేటాయించాలని చెబుతున్నారు. ఆ నడక కూడా ట్రెడ్ మిల్ మీదే. నడకలోనూ వేగం ఉండాలన్నది నిబంధన. గంటకు రెండు నుంచి మూడు మైళ్ల వేగంతో ట్రెడ్ మిల్ స్పీడ్‌ని సెట్ చేసుకోవాలి. ఈ వేగంతో 30 నిమిషాల నుంచి 60 నిమిషాల పాటు వాక్ చేయాలి. ఇలా వారంలో మూడుసార్లు చేస్తే శరీరంలోని కొవ్వు నిల్వలు కరిగిపోవడంతోపాటు రక్తంలోని గ్లూకోజ్ అంతా ఖర్చవుతుందట. కొత్తగా కొవ్వు పేరుకునేకి ఆస్కారమూ ఉండదు. సుదీర్ఘమైన స్పీడ్‌వాక్ గుండె వేగాన్ని మెరుగుపరుస్తుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609